క్లుప్తంగా

అష్ట లింగాలకు పూర్వ వైభవం తీసుకురావాలి



పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

మంథని: మంథనిలోని అష్ట లింగాలు, అమ్మ వారి విగ్రహాలను పునర్ నిర్మించాలని బీజేపీ పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్ కోరారు. పట్టణం చుట్టూ ఉన్న శివలింగాలు, అమ్మవారి విగ్రహాలను గురువారం ఆయన పరిశీలించారు. అష్ట లింగాలకు పూర్వ వైభవం తీసుకురావాలని కోరారు. లైన్‌గడ్డలో ఉన్న శివలింగం పరిసరాలను ఆనుకొని ఉన్న శ్రీలక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం భూములను కబ్జాకు గురికాకుండా సమగ్ర సర్వే జరిపించి హద్దులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కమాన్‌పూర్ మండల ఇన్‌చార్జి సతీశ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సాగర్, నాయకులు అశోక్, దాసరి శ్రావణ్, రాజయ్య, మురళీకృష్ణ పాల్గొన్నారు.

విద్యార్థులు దేశభక్తి కలిగి ఉండాలి



నృత్యం చేస్తున్న విద్యార్థులు

జూలపల్లి: తల్లిదండ్రులు, గురువులను గౌరవించడంతో పాటు విద్యార్థులు దేశభక్తి కలిగి ఉండాలని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల హెచ్‌ఎం అశోక్‌రాజు అన్నారు. ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ రాష్ట్రాలు, ప్రజల మధ్య ఏకత్వం పెంపొందించడమే ఏక్ భారత్, శ్రేష్ఠ భారత్ లక్ష్యమని చెప్పారు. విద్యార్థులు దేశభక్తి పెంచుకొని, క్రమశిక్షణతో ఉన్నత లక్ష్యాలు సాధించడమే ధ్యేయంగా చదవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన నృత్యాలు అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్‌చారి, సంపత్, కిరణ్, స్రవంతి ఉన్నారు.


సీఎం నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం



డప్పులు పంపిణీ చేస్తున్న మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ స్వరూప

పెద్దపల్లిరూరల్: ఎస్సీ వర్గీకరణ, బీసీలకు 42శాతం రిజర్వేషన్ల వర్తింపు బిల్లుల ఆమోదంపై సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప అన్నారు. పెద్దపల్లిలోని ఉదయ్‌నగర్‌లో శుక్రవారం దళిత కాలనీలకు చెందిన 150మందికి సొంత ఖర్చుతో డప్పులు కొనుగోలు చేసి అందించారు. ఆ డప్పులతో దండోరా వేస్తూ పాలకులకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు రాజేశ్, పుల్లూరి మధు, మల్లేశ్, వైకుంఠం, శంకర్, అవినాశ్, సురేశ్, లక్ష్మణ్, ప్రభాకర్, కాంతమ్మ, రాజేందర్, శేఖర్, ఈశ్వరమ్మ ఉన్నారు.

పిల్లలను ఎల్లప్పుడూ గమనిస్తూ ఉండాలి



అవగాహన కల్పిస్తున్న శ్యామల

సుల్తానాబాద్‌రూరల్: దురలవాట్లకు బానిస కాకుండా తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పుడూ గమనిస్తూ ఉండాలని మిషన్ పరివర్తన కమ్యూనిటీ ఎడ్యుకేటర్ శ్యామల సూచించారు. సుల్తానాబాద్ మండలం రేగడిమద్దికుంటలో ఉపాధిహామీ పనులు చేస్తున్న మహిళలకు గురువారం జిల్లా మహిళా శిశుసంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్ ఆదేశాల మేరకు డ్రగ్స్, దురలవాట్లకు పిల్లలు బానిస కాకుండా ఉండేందుకు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా శ్యామల మాట్లాడుతూ పిల్లల భవిష్యత్ కోసం వారు చేస్తున్న పనులను, వారిలో వచ్చే మార్పులను గమనించాలన్నారు.

పది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్ల పంపిణీ

రామగుండం: అంతర్గాం మండల పరిధిలోని పొట్యాల, అంతర్గాం, ఎల్లంపల్లి కేజీబీవీలోని పదో తరగతి విద్యార్థులకు అబ్దుల్‌కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, స్టేషనరీ సామగ్రి అందజేశారు. ట్రస్టు గౌరవ అధ్యక్షుడు తూమ్ రవీందర్ పటేల్, కార్యదర్శి కోల ప్రణీత్‌గౌడ్, సాయికిరణ్, శ్రీకాంత్, నరేశ్, శంకర్‌నాయక్ తదితరులు ఉన్నారు.



ఎస్కలేటర్ ఇన్‌స్టాలేషన్ పనులు



ఫుట్ ఓవర్ వంతెనకు కొనసాగుతున్న పెయింటింగ్ పనులు

శరవేగంగా రైల్వేస్టేషన్ ఆధునీకరణ పనులు

రామగుండం: అమృత్ భారత్ పథకంలో భాగంగా రూ.కోట్ల నిధులతో రామగుండం రైల్వేస్టేషన్‌లో ఆధునీకరణ పనులు చేపడుతున్నారు. మరో పదిరోజుల వ్యవధిలో అధికారికంగా కేంద్ర రైల్వే మంత్రి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయించేందుకు అధికార యంత్రాంగం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా ఆధునీకరణ పనులు చివరి దశకు చేరాయి. కార్మికులు రాత్రింబవళ్లు పనులు చేస్తున్నారు. రైల్వేస్టేషన్‌లో రెండో ప్లాట్‌ఫాంపైకి చేరేందుకు ఎస్కలేటర్ ఇన్‌స్టాలేషన్ పనులు, ఫుట్ ఓవర్ వంతెనకు పెయింటింగ్, స్టేషన్ ప్రాంగణంలో పెయిడ్ టాయిలెట్స్ నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. రైల్వేస్టేషన్ ప్రాంగణంలోని చుట్టూ గోడలకు రైలింజన్, ఇతరత్రా కొటేషన్స్‌తో ఆకర్షణీయమైన చిత్రాలతో పెయింటింగ్స్ వేస్తున్నారు. అయితే కార్మిక వాడల్లో కనీస సౌకర్యాల కల్పన, శిథిలావస్థకు చేరిన క్వార్టర్ల పునరుద్ధరణ, క్వార్టర్ల మధ్య పిచ్చిమొక్కలు తదితర వాటిపై అధికార యంత్రాంగం దృష్టి సారించకపోవడం విమర్శలకు దారితీస్తోంది.

పెద్దపల్లి రూపురేఖలు మారుస్తా

పెద్దపల్లిరూరల్: జిల్లా కేంద్రం హోదాకు తగ్గట్టుగా పెద్దపల్లి పట్టణాన్ని అన్నివిధాలా అభివృద్ధి చేసి రూపురేఖలు మారుస్తానని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని చందపల్లి (15వవార్డు)లో సీసీ రోడ్డు పనులు ప్రారంభించి మాట్లాడారు. పట్టణంలో రూ.30కోట్లతో అభివృద్ధి పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. కమిషనర్ వెంకటేశ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఈర్ల స్వరూప, ఎఈ సతీశ్, టీపీవో వినయ్, నాయకులు పాల్గొన్నారు.

మానేరుపై మూడోవంతెన పనులు ప్రారంభిస్తాం

ఓదెల: మానేరుపై మూడోవంతెన నిర్మాణ పనులు త్వరలో ప్రారంభిస్తామని ఎమ్మెల్యే విజయరమణారావు పేర్కొన్నారు. మండలంలోని రూపునారాయణపేట-విలాసాగర్‌ల మధ్య మానేరులో వంతెన నిర్మాణ పనులు జరిగే ప్రదేశాన్ని గురువారం సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. త్వరలో సీఎం రేవంత్‌రెడ్డితో పనులకు శంకుస్థాపన చేస్తామని పేర్కొన్నారు. వంతెన నిర్మాణానికి ప్రభుత్వం రూ.వందకోట్లు మంజూరు చేసిందన్నారు. మూడో వంతెనతో ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల ప్రయాణికులు, వ్యాపారులకు సౌకర్యం మరింత సౌలభ్యంగా ఉంటుందన్నారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న ఓదెల, వీణవంక మండలాల కల ఫలిస్తుందన్నారు. కార్యక్రమంలో పొత్కపల్లి విండో చైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మూల ప్రేంసాగర్‌రెడ్డి, అంకం రమేశ్, రజనీకాంత్, అనిల్, ఆరెల్లి కుమార్, శ్రీనివాస్‌గౌడ్, రాజు పాల్గొన్నారు.



పెద్దపల్లి శివారు చందపల్లిలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు

గోదావరిఖని: చట్టాన్ని అతిక్రమించి ఇష్టానుసారంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని గోదావరిఖని వన్‌టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి హెచ్చరించారు. వన్‌టౌన్ పోలీసుల ఆధ్వర్యంలో గురువారం ఆయన పలు ప్రాంతాల్లో చట్టాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలని, సామాజిక మాధ్యమాల్లో వచ్చే అనుమానాస్పద లింకులను ఓపెన్ చేయొద్దని సూచించారు. బ్యాంక్ అకౌంట్ సమాచారం ఎవరికీ చెప్పొద్దన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మైనర్లకు వాహన ఇస్తే చర్యలు తీసుకుంటామని, మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రెండో సీఐ రవీందర్, ఎస్సైలు భూమేశ్, రమేశ్, సానియా, మధూకర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న సీఐ ఇంద్రసేనారెడ్డి

ఏప్రిల్ 6న మంథనిలో మెగా రక్తదాన శిబిరం

మంథని: భారత మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా మంథనిలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు మంథని విద్యార్థి యువత వ్యవస్థాపక అధ్యక్షుడు కొండేల మారుతి తెలిపారు. మంథనిలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వచ్ఛంద సేవా కార్యక్రమాల్లో భాగంగా వచ్చేనెల 6న మంథనిలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. రక్తదాన శిబిరంలో వాజ్‌పేయి అభిమానులు, యువకులు, అన్ని వర్గాల ప్రజలు హాజరై రక్తదానం చేయాలని ఆయన కోరారు. వివరాలకు కొండేల మారుతి 93475 90795, నిర్వహణ కమిటీ సమన్వయ కర్తలు బోగోజు శ్రీనివాస్ 73968 24016, సబ్బని సంతోష్, 70324 69634, నారమల్ల కృష్ణ 95739 00210 నంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు. అలాగే ఉత్సవాల్లో భాగంగా కళాశాలలో వ్యాచరచన పోటీలతో పాటు ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమానికి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. వేల్పుల సత్యం తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న కొండేల మారుతి

వేసవిలో తాగునీటి సమస్య రాకుండా చూస్తాం

సుల్తానాబాద్: సుల్తానాబాద్ మున్సిపల్‌లో విలీనమైన గ్రామాల్లో తాగునీటికి ఇబ్బందులు కలగకుండా చూస్తామని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని ఒకటో వార్డు సుగ్లాంపల్లి, శ్రీరాములపల్లిలో గురువారం ప్రజలతో కలిసి మంచినీటి బావులను కమిషనర్ పరిశీలించారు. పైపులైన్ లీకేజీలను గుర్తించి వాటికి మరమ్మతు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. మురుగు కాలువలను శుభ్రం చేయాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. నాయకులు సంతోష్‌రావు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.



సుగ్లాంపల్లిలో డ్రైనేజీని పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్ నియాజ్

సంక్షిప్త వార్తలు

• విద్యార్థినులకు పరీక్ష సామగ్రి అందజేత

ముత్తారం: ముత్తారం కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలోని పదో తరగతి విద్యార్థినులకు గురువారం పూర్వ విద్యార్థిని బండారి అఖిల పరీక్ష సామగ్రి అందజేశారు.

• గుండెపోటుతో ప్రైవేట్ టీచర్ మృతి

గోదావరిఖనిటౌన్: స్థానిక అడ్డగుంటపల్లిలోని శ్రీరామ విద్యానికేతన్ పాఠశాల ఉపాధ్యాయుడు బాలసాని సత్యం గురువారం గుండె పోటుతో మృతి చెందాడు. పాఠశాలలో గణిత శాస్త్రం ఉపాధ్యాయుడుగా పని చేస్తున్న సత్యం గురువారం ఉదయం పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమంలో ఫొటోలు దిగారు. సత్యం అక్కడే అస్వస్థతకు గురికాగా తోటి ఉపాధ్యాయులు స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి కరీంనగర్ ఆసుపత్రికి తరలించారు. కాగా అప్పటికే సత్యం మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. స్థానిక రాంనగర్‌కు చెందిన సత్యం 25ఏళ్లుగా ఉపాధ్యాయుడిగా సేవలందిస్తున్నాడు. మృతుడికి భార్య, ఇద్దరు కొడుకులు ఉన్నారు.

• రాజీవ్ యువ వికాసం పథకానికి దరఖాస్తు చేసుకోండి

యైటింక్లయిన్‌కాలనీ: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రాజీవ్ యువ వికాసం పథకానికి నిరుద్యోగ యువత దరఖాస్తు చేసుకోవాలని యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు ఇరికి మహేశ్ గురువారం ఒక ప్రకటనలో కోరారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు చెందిన యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రవేశపెట్టినట్లు ఆయన తెలిపారు. ఈనెల 18 నుంచి వచ్చేనెల 5వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. వారికి స్వయం ఉపాధి కల్పించేందుకు రూ.4లక్షల వరకు రుణం మంజూరు చేయడంతో పాటు 60శాతం నుంచి 80శాతం వరకు సబ్సిడీ కూడా ఉంటుందన్నారు. ఈ అవకాశం నిరుద్యోగ యువత వినియోగించుకోవాలని సూచించారు.

కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనం చెల్లించాలి



మాట్లాడుతున్న నాయకులు

జ్యోతినగర్: పరిశ్రమల్లో విధులు నిర్వహించే కాంట్రాక్టు కార్మికులకు యాజమాన్యాలు రూ.26వేలు కనీస వేతనంగా చెల్లించేలా ప్రభుత్వం జీవోలను విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఎ.ముత్యంరావు డిమాండ్ చేశారు. ఎన్టీపీసీ రామగుండం అన్నపూర్ణకాలనీలోని యూనియన్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలోని సింగరేణి, ఎన్టీపీసీ, రైస్‌మిల్లులు, రైల్వే, ఆర్‌ఎఫ్‌సీఎల్, బసంత నగర్ సిమెంట్ ఫ్యాక్టరీ, తదితర రంగాల్లో పనిచేస్తున్న వేలాది మంది కార్మికులకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. ఈ నెల 22న హైదరాబాద్‌లో జరగనున్న ధర్నాలో వేలాదిమంది కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గీట్ల లక్ష్మారెడ్డి, నాంసాని శంకర్, నాయకులు ఎం.రామాచారి, పురుషోత్తం, రమేశ్ పాల్గొన్నారు.

24న రంజాన్ పండుగ అడ్వాన్స్

గోదావరిఖని: రంజాన్ పండుగ సందర్భంగా సింగరేణి యాజమాన్యం సంస్థలో పనిచేస్తున్న ముస్లిం ఉద్యోగులకు పండుగ అడ్వాన్స్ 24న బ్యాంకు ఖాతాల్లో జమ చేయనున్నట్లు వెల్లడించింది. పర్మినెంట్ కార్మికులకు రూ.25వేలు, తాత్కాలిక, బదిలీ, ట్రైనీలకు రూ.12,500 జమచేస్తున్నట్లు పేర్కొంది. ఈ అడ్వాన్స్‌ను పదినెలల వాయిదాల్లో రికవరీ చేయనున్నట్లు తెలిపారు.

అంబేడ్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఏర్పాటు చేయాలి



వినతిపత్రం ఇస్తున్న భూక్య సాయిరాంనాయక్

రామగుండం: ఏప్రిల్ 14న నిర్వహించే అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేయాలని జిల్లాస్థాయి విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ చైర్మన్ భూక్య సాయిరాంనాయక్ కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన కలెక్టర్ కోయ శ్రీహర్షకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం దళిత, గిరిజనులకు ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో జయంతి రోజు నేరుగా లబ్ధిదారులకు అందేలా ప్రతిపాదనలు ఏర్పాటు చేయాలని వినతిపత్రంలో కోరినట్లు ఆయన తెలిపారు.

యూత్ కాంగ్రెస్ సంబరాలు

కాల్వశ్రీరాంపూర్: అన్నివర్గాల నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాస్ పథకం అమలు చేస్తున్నందుకు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శివరామకృష్ణ నేతృత్వంలో గురువారం బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంచిపెట్టారు. నాయకులు అశోక్‌గౌడ్, గోవర్ధన్ మధు, శ్రీనివాస్, సాయికుమార్, ప్రశాంత్ నాగేష్, కిరణ్, ప్రేమ్‌సాగర్, నరేందర్, రాజు, స్వామి, శ్రీధర్ ఉన్నారు.

పెర్కపల్లి ప్రభుత్వ పాఠశాలలో వార్షికోత్సవం



విద్యార్థులతో ఉపాధ్యాయులు

ధర్మారం: మండలంలోని పెర్కపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. మండల విద్యాధికారి ప్రభాకర్, ఉపాధ్యాయులు మల్లికార్జున్, శ్రీనివాస్, రవీందర్, సరోజా, శోభారాణి, ఓదయ్య పాల్గొన్నారు.

సింగరేణి వార్తలు

వార్షిక లక్ష్యాల సాధనలో ముందుండాలి



మాట్లాడుతున్న జీఎం వెంకటయ్య

గోదావరిఖని: వార్షిక నిర్దేశిత లక్ష్యాల సాధనలో ఆర్జీ-2 ఏరియా ముందుండాలని జీఎం బండి వెంకటయ్య ఆదేశించారు. ఏరియాలోని ముఖ్య అధికారులతో గురువారం ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఓసీపీ-3, వకీల్‌పల్లి గని ఉత్పత్తికి సంబంధించిన అంశాలు, యంత్రాల పనితీరు, విడిభాగాలు, పని స్థలాలపై చర్చించారు. నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి ప్రతీఒక్కరు సిద్ధంగా ఉండాలని సూచించారు. యంత్రాలను పూర్తి గంటలు వినియోగిస్తూ, రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించాలన్నారు. రాబోయే పదిరోజులు కీలకమని, అప్రమత్తంగా వ్యవహరిస్తూ లక్ష్యాల సాధనలో ముందుకెళ్లాలని ఆదేశించారు. బొగ్గు ఉత్పత్తి, రవాణా వేగవంతం చేయాలన్నారు. సమావేశంలో ఏరియా ఇంజినీర్ నరసింహారావ్, వకీల్‌పల్లి గని ప్రాజెక్టు అధికారి నెహ్రూ, ఎస్‌వోటూ జీఎం ఎం.రాముడు, ఏజీఎం వర్క్‌షాప్ ఎర్రన్న, ప్రాజెక్ట్ ఇంజినీర్ రాజాజీ, ఏరియా రక్షణ అధికారి ఎస్.సంతోష్‌కుమార్, ఐఈడీ డీజీఎం మురళీకృష్ణ, పర్సనల్ డీజీఎం అనిల్‌కుమార్, ఏరియా సర్వే అధికారి బుక్యా దేశాయి, గ్రూప్ ఇంజినీర్ చంద్రశేఖర్, స్టోర్స్ డీజీఎం సుజన్‌మెహ్రా, సివిల్ డీజీఎం ధనుంజయ పాల్గొన్నారు.

ఉన్నతస్థాయికి ఎదగాలి



నియామక పత్రాలు అందజేస్తున్న జీఎం వెంకటయ్య

గోదావరిఖని: కారుణ్య నియామకాల ద్వారా సంస్థలో చేరిన యువ ఉద్యోగులు బాధ్యతతో విధులు నిర్వర్తించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆర్జీ-2 జీఎం బండి వెంకటయ్య ఆకాంక్షించారు. గురువారం 11మందికి కారుణ్య నియామక పత్రాలు అందజేశారు. వీరిలో ఇద్దరు మహిళలు ఉన్నారు. వారసత్వంగా అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఏఐటీయూసీ నాయకులు జీగురు రవీందర్, ఎస్‌వోటూ జీఎం రాముడు, డీజీఎం పర్సనల్ అనిల్‌కుమార్, డీజీఎం ఐఈడీ మురళీకృష్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్‌మహ్మద్ పాల్గొన్నారు.

గైర్హాజరు కార్మికులకు కౌన్సెలింగ్



కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న అధికారులు

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్-2 పరిధిలోని వకీల్‌పల్లి గనిలో గైర్హాజరైన కార్మికులకు గురువారం కౌన్సెలింగ్ నిర్వహించారు. గని మేనేజర్ కార్యాయంలో 2024లో వంద మస్టర్ల లోపు, 2025లో అసలు మస్టర్లు లేని 99 మందికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ప్రతీ ఉద్యోగి తమ బాధ్యత గుర్తించి సక్రమంగా విధులు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో గని మేనేజర్ రవికిరణ్, డీవైపీఎం శ్యాంప్రసాద్, జీఎం కమిటీ సభ్యులు మహేందర్, కుమారస్వామి పాల్గొన్నారు.

సింగరేణి రిటైర్డ్ ఉద్యోగులకు ఉచిత వైద్యశిబిరం



ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్యులు

కోల్‌సిటీ: గోదావరిఖని ఫైవింక్లయిన్ కాలనీలో గురువారం కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి, ఫైట్ ఫర్ బెస్ట్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగుల కోసం ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో ఆస్పత్రికి చెందిన జనరల్ ఫిజీషియన్ డాక్టర్ నాగరాజు, ఆర్థోపెడిక్ డాక్టర్ వేణు, డీఎంవో డాక్టర్ హర్షిత్ వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి షుగర్, బీపీ, 2డి ఎకో పరీక్షలు చేపట్టారు. శిబిరంలో ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ ఫౌండర్ మద్దెల దినేశ్, సభ్యులు ఎం.శ్రీనివాస్, పెరుక శ్రీనివాస్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, బొంగోని హరీశ్, యూనస్ పాల్గొన్నారు.

కాట్నపల్లిలో లఘుచిత్రం షూటింగ్ సందడి



లఘు చిత్ర బృందం

సుల్తానాబాద్‌రూరల్: సుల్తానాబాద్ మండలంలోని కాట్నపల్లి గ్రామంలో గురువారం లఘు చిత్రం షూటింగ్ జరగడంతో సందడి నెలకొంది. 'విలేజ్ కుర్రాళ్లు' అనే టైటిల్‌తో సమాజంలో జరుగుతున్న కుల వివక్షపై దర్శకుడు షైనీ కల్యాణ్ ఆధ్వర్యంలో తెరకెక్కుతున్న 100వ లఘు చిత్రాన్ని కాట్నపల్లి మాజీ సర్పంచ్, లఘు చిత్రాల నిర్మాతల మండలి సభ్యులు మోరపెల్లి మోహన్‌రెడ్డి ప్రారంభించారు. అంతకు ముందు శ్రీరామేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో నటీనటులు శ్రీనివాస్, సంధ్యారాణి, రజిత, మంజుల, రాధ, కిషన్, శ్రీనివాస్ ఉన్నారు.

కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు



జ్యోతినగర్: అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

జ్యోతినగర్: బీసీలకు 42శాతం, ఎస్సీ వర్గీకరణ బిల్లులు అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపినందుకు కాంగ్రెస్ నాయకులు గురువారం సంబరాలు చేసుకున్నారు. కాంగ్రెస్ ఎన్టీపీసీ పట్టణ కమిటీ అధ్యక్షుడు ఆసిఫ్ పాషా ఆధ్వర్యంలో ఎఫ్‌సీఐ క్రాస్‌రోడ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి క్షీరాభిషేకం చేశారు. అనంతరం మేడిపల్లి సెంటర్‌లో సీఎం, మంత్రులు, రామగుండం ఎమ్మెల్యే చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. ఆంజనేయులు, రాజేశం, ఈదునూరి రవి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముచ్చకుర్తి రమేశ్, కిషన్‌రెడ్డి, బొడిగె భరత్‌గౌడ్, సదానందం, నరసింహారెడ్డి, పద్మ, పెగడపల్లి రమేశ్, అభిషేక్ పాల్గొన్నారు.



ఫెర్టిలైజర్‌సిటీ: ఎల్కలపల్లిలో..

ఫెర్టిలైజర్‌సిటీ: కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు 42శాతం రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు అసెంబ్లీలో ఆమోదం తెలపడంపై పాలకుర్తి మండలం ఎల్కలపల్లిలో గ్రామ మాజీ సర్పంచ్ చిట్టబోయిన స్వరూపరాజ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం సంబరాలు నిర్వహించారు. పాలడుగుల సతీశ్, ఎరుకల అంజిబాబు, గుండు అయిలయ్య, పులిరాజయ్య, చిట్టబోయిన ఓదెలు పాల్గొన్నారు.

పాలకుర్తి: బసంత్‌నగర్‌లో స్థానిక కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్‌రెడ్డితో పాటు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. పార్టీ నాయకులు పర్శవేని శ్రీనివాస్, తువ్వ సతీశ్, ప్రసాద్, కొలిపాక సంపత్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో..

30ఏళ్లుగా అలుపెరుగని పోరాటం చేసిన మందకృష్ణమాదిగ మూలంగానే ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ సాధ్యమైందని గురువారం పాలకుర్తి మండల ఎమ్మార్పీఎస్ నాయకులు మందకృష్ణ మాదిగ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. మండల అధ్యక్షుడు వడ్డేపల్లి సరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు ముల్కల కొమురయ్య, రెడపాక రాములు, కన్నం లక్ష్మణ్, గొట్టె శంకర్, గద్దల తిరుపతి, శ్రీధర్, సాయిలు పాల్గొన్నారు.